


“ట్రింగ్” మని కాలేజీ బెల్లు, పీరియడ్ అయిందన్నట్లు.

* * *

సాక్షాత్తూ దైవ స్వరూపులు, ఆ ఊర్లో ఉన్న ఏకైక కాలేజీ సెక్రటరీ గారైన శ్రీమన్నారాయణ గారు ప్రిన్సిపాల్ గారి రూములో కూర్చుని దీక్షగా ఏవో కాగితాలు తిరగేస్తున్నారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ గారు సెక్రటరీగారొచ్చిన రోజైనా సిన్సియర్‌గా ఉన్నట్టు కన్పించాలన్న వెధవ దురాశతో క్లాసులు సరిగ్గా జరుగుతున్నాయా, లేదో చూడ్డానికి రవుండ్సుకి వెళ్ళారు. శ్రీమన్నారాయణ గారిపైన సుమారు నాలుగడుగుల ఎత్తులో గగనాన ఒక సీలింగ్ ఫేన్ తిరుగుతోంది. అది అక్కడ కూర్చునే ప్రిన్సిపాల్ గారికి, ఆయన ఎదురుగా కూర్చునే ఆసామీకి తగుల్తుంది గాని, ప్రక్కనున్న వారికి వీసమెత్తు కూడా తగలదు. స్పీడు ఎక్కిస్తే తిరుగుతుంది గానీ, ఎవరిమీద పడతానో నాకే తెలియదోచ్ అన్నట్టు గదంతా తిరుగుతుంది. అందుకని దాన్ని స్లోగానే తిరిగే ఏర్పాటు చేశారు.


ఇంతకీ ...

లోకంతో సంబంధం లేనట్టు కాలేజీ వ్యవహారాలు తనిఖీ చేస్తున్న శ్రీమన్నారాయణగారు హఠాత్తుగా ఉన్నట్టుండి కుర్చీలో వెనక్కి వాలిపోయారు. ఆ వాలి పోవడంలో ఆయన చేతిలో ఉన్న ఫైలు టభీమని కాలింగ్‌బెల్ మీద పడింది.

ఇక ఆ కాలింగ్‌బెల్ ఫైరింజన్ లాగ అదేపనిగా మ్రోగడం ప్రారంభించింది. అంత పెద్దగా అది మ్రోగిందంటే ఇదేదో చాలా అర్జంటు అయి ఉంటుందని ఆ ప్రక్కనే బయటున్న ప్యూను అప్పలస్వామి ఆదరాబాదరాగా లోపలికి పరుగెత్తుకుని వచ్చాడు. ఆ పరుగెత్తుకొని రావడంలో కుర్చీ కోడు తగిలి, చక్క బోర్లాపడి, వెనకెవరైనా చూశారేమోనని సిగ్గుపడి, ఎవ్వరూ లేరని ధైర్యం తెచ్చుకొని, అయినా పడింది సెక్రటరీ గారి కాళ్ళమీద కాదని ఒక ప్రక్క సంతోషిస్తూ లేచి నిల్చున్నాడు. నిల్చుని ఆయనకేసి చూశాడు. చూసి అవాక్కయ్యాడు.

ఇదే సమయానికి ...

రవుండ్స్ పూర్తి చేసుకొని వరండా లోంచి 1




వస్తున్న ప్రిన్సిపాల్ గారు కాలింగ్ బెల్ అదే పనిగా మ్రోగడంతో, ఫ్యాన్ కోసమైతే చిన్నగా మ్రోగుతుంది, ఇంతసేపు మోగిందంటే ఇది తప్పకుండా తనకోసమే అనుకుంటూ, పరిగెత్తబోయి, తన హోదా గుర్తు తెచ్చుకుని, ఆపుకొని, ధీమాగా పెద్ద పెద్ద అడుగులేస్తూ నడవటం లాంటి పరుగు ప్రారంభించాడు. ఆయన రూంలోకి అడుగు పెట్టగానే,

"అయ్యా! అయ్యగారు పడిపోయారండి" వివరించాడు, అప్పలస్వామి.

సెక్రటరీ గారికి హృద్రోగం లాంటి దేదీ తనకు తెలిసినంతవరకూ లేదు. ఉందని తెలిస్తే, ఎప్పుడో ఉపయోగించుకొనేవాడు. మరేం జరిగింది?

అదే ప్రశ్నించాడు అప్పలస్వామిని.

తను పడిపోయిన సంగతిని తెలివిగా తప్పించి, మిగతాది విన్నవించాడు అప్పలస్వామి.

"పోయి త్వరగా మంచినీళ్ళు పట్రా" ఆతృతగా అన్నాడు ప్రిన్సిపాల్. కుర్చీకోడు చూసుకుంటూ, ఆదరాబాదరా నీళ్ళకి పరిగెట్టాడు అప్పలస్వామి, నీళ్ళు తెస్తానే వార్తని ఆఫీసులో అంటించాడు. హెడ్ గుమాస్తా, వగైరాలు పరిగెట్టుకుని వచ్చారు.

"పూజ్యులు, గౌరవనీయులైన వీరికేనా ఆ ప్రమాదం? నీ లీలలు మా కర్థం కావయ్యా" లౌక్యాన్ని, ఆధ్యాత్మికత్వాన్నీ జోడించి అన్నాడు పూజల్లో పండిపోయిన హెడ్ గుమాస్తా.

"మొన్ననే అయ్యగారు మేడ ఎక్కేటప్పుడు కాలుజారినప్పుడే అనుకున్నాను, ఈయన అదోలా ఉన్నారని" టైపిస్టు అన్నాడు.

ఈ లోపుగా అప్పలస్వామి చెంబులో నీళ్ళు తెచ్చి, తనకు ఉద్యోగం వేయించిన సెక్రటరీగారు ఇలా అయిపోవడంతో, ఆయనకి వెంటనే తెలివి రావాలని ముఖమ్మీద నీళ్ళు కుమ్మరించి పట్టు [illegible]లకరించాడు. అయినా సెక్రటరీగారు రెప్ప చెదర లేదు.

"హాస్పిటల్‌కి తీసికెళితే మంచిది సార్" అన్నాడు హెడ్ గుమాస్తా.

"అదే చెయ్యాలి. చూడు అప్పలస్వామి! ట్యాక్సీ ఒకటి తీసుకురా" పురమాయించాడు ప్రిన్సిపాల్ గారు.

శ్రీమన్నారాయణగారికి ఇలాంటిది రావడం అందర్నీ కలవర పెడుతోంది. ఆయన దైవ భక్తులు. ఎవరికీ అపకారం తల పెట్టనట్టు కనిపిస్తారు. అంటే పెట్టరనే చెప్పాలి. . కాలేజీ అభివృద్ధికి చేసిన, చేస్తున్న సేవ ఇంతా అంతా కాదని అంతా చెప్పుకుంటారు. ఆయన సెక్రటరీ అన్న మాటే కాని అసలు కాలేజీకి ఆయన పేరే పెట్టాలని ఆబాల గోపాలం అంతా అనుకుంటారని వినికిడి. అటువంటి మహా మనిషికి ఇంత ప్రమాదం రావడమా? అక్కడ గుమి గూడిన వాళ్ళందరి లోనూ ఇదే ఆలోచన.

ఇంతలో ప్రిన్సిపాల్‌గారు ఇంటర్ జూనియర్‌లో ఉన్న సెక్రటరీగారి మనుమరాలిని పిలిపించారు. తాతయ్యగారు కుర్చీలో తిరగబడి పోయి పడుండడం చూసి బావురుమంది.

"మరేం ఫరవాలేదమ్మాయ్! ఊరుకో" ఊరడించారు. రెండు నిమిషాల్లో తేరుకుంది.

"అవునమ్మాయ్. తాతగారికీ మధ్య బాగుండడం లేదా?"

"బాగానే ఉంటోందండి"

"ఈ వేళ ఒంట్లో నలత కాని అదో మాదిరిగా ఉన్నారా?"

"లేదండి బాగానే ఉన్నారు"

అప్పలస్వామి వచ్చాడు ట్యాక్సీ తెచ్చానంటూ. ఇద్దరు ముగ్గురు కలిసి జాగ్రత్తగా ఆయన్ని తీసికెళ్ళారు. వెనకాలే పరివారం కదిలింది.

ఈ వార్త కాలేజీలో తెలిసింది.

ఆయన సెక్రటరీ హోదాని బట్టి ఉద్యోగాలు వేయించిన దాన్నిబట్టి మొత్తాని కందరూ కన్నీళ్ళు పెట్టుకున్నారు. ఆయన ఇంకా అపస్మారక స్థితిలోనే ఉన్నారు.

కాలం భారంగా గడుస్తోంది.

* * *

వోడపల్లి కాలేజి అయిన తరవాత ఇంటి కొచ్చాడు. అతను కాలేజీలో ప్యూను. కాలేజీలో పనికి లంకిత మయిపోయి పట్టుంటాడు. కాలేజీ సెక్రటరీగారికి, ఆయన్ని నమ్ముకుని ఉన్న ప్రిన్సిపాల్ గారికి సేవలు చేసుకుంటే సరి పోతుందనుకునే రకం.

"కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళెట్టాను. కడుక్కు రా" వోడపల్లి భార్యంది.

"ఏదీ బాల్చీ, ఇలా ఇయ్యి తెత్తాను" అన్నాడు.

"యెట్టా న్నీళ్ళు, కడుక్కుని రా" గట్టిగా అరిచింది. కాళ్ళు కడుక్కుని వచ్చాడు. భార్య ఇచ్చిన టీ తాగుతూ—

"సరీ ఈ రోజు మా సెక్రటరీ అయ్యగారు పడిపోయారే" అన్నాడు.

"ఉన్నట్టుండి పడి పోయాడా" అంది.

"బండి మీంచి కాదే, ఆఫీసు గదిలోనే" వచ్చాడు.

"ఎలా ఉందంట ఇప్పుడు".

"నా కిప్పుడేం పడక కాని, అలా ఆస్పత్రి కెళ్ళొస్తాను" అంటూ సాగిపోయాడు.

పర్వతేం అర్థం కాలేదు. ముందు కానీ కొట్టాడా అన మాన. లేకపోతే సంబంధం లేని ఆ సమాధానా లేటి? అయ్యగారు పడిపోయిన దాని మీద గాభరాగా ఉన్నాడేమో అని సరిపెట్టుకుంది.

● ● ●

శ్రీమన్నారాయణగారు నెమ్మదిగా కళ్ళు తెరిచారు. చుట్టూ ఉన్న వాళ్ళు కళ్ళు తుడుచుకున్నారు.

"వూ" నీరసంగా అన్నారు.

"ఎలా ఉందండయ్యగారూ" దాదాపు అన్ని కంఠాలూ ఒకేసారి మోగాయి.

"వూ" అన్నారు మళ్ళీ నీరసంగా.

వార్త విని డాక్టరుగారు వచ్చారు. వైద్యరీత్యా సెక్రటరీగారి శరీరమంతా ఒక సారి చూసి, "ఎలా ఉంది సార్ ఇప్పుడు" అన్నారు.

"బాగానే ఉంది, నేను ఇక్కడికి ఎలా వచ్చాను?" నీరసంలో తిరగేసి అడిగారు.

"నిన్నటి నుంచి హాస్పిటల్లో ఉన్నారు. మరేం ఫర్వాలేదు, రెస్టు తీసుకోండి."

ఏదో చెప్పడానికి నోరు తెరవబోయాడు సెక్రటరీ గారు. ఆయన్ని వారించి, అందర్నీ బయట కెళ్ళమని ఆదేశించారు డాక్టరుగారు. ఏదో పనిమీద లోనికి వెళ్ళారు.

నీరసంగా కళ్ళు మూసుకు పడుకున్నారు శ్రీమన్నారాయణగారు.

* * *

మొదటి రోజు ...

తెలుగు క్లాసు జరుగుతోంది, జూనియర్ ఇంటర్ వాళ్ళకి.

"నిన్న నేను డిక్టేట్ చేసిన 'ఎస్సేలు' ఇక్కడ పెట్టండి." అన్నాడు లెక్చరర్. స్టూడెంట్లంతా పుస్తకాలు బల్లమీద పెట్టారు. ఒక్కొక్కటి తిరగేసి రిమార్కులు చేస్తున్నారు మేస్టారు.

"సూర్యనారాయణా" పిల్చాడు.

లేచి నిలబడ్డాడు సూర్యనారాయణ

"ఇదేమిటి? ఇక్కడ కరెక్టుగా రాసి, మళ్ళీ అడ్డంగా గీత కొట్టి, కొట్టేశా వెందుకు?" తిప్పి చూపించారు. ఏదో అనబోయాడు సూర్యనారాయణ.

"షటప్, ఇంకేమీ చెప్పకు. చూడు ఎంత అసహ్యంగా ఉందో. నోట్సంటే సరిగా రాసుకోవాలని తెలియదూ? తీసుకో బుక్కు. జాగ్రత్తగా రాయి ఇకముందు" అన్నాడు.

మళ్ళీ ఏదో అనబోయాడు స్టూడెంటు.

"నా-కేం వినా ల్లేదు. సిడవున్, ఇంకెప్పుడూ ఇలా ఖరాబు చెయ్యకు."

క్లాసయింది.

జేబురుమాలొత్తి కళ్ళు ఒత్తుకున్నాడు సూర్యనారాయణ.

* * *

శ్రీమన్నారాయణగార్ని విచారించి వెళ్ళడానికి కాలేజీ కమిటీ మెంబర్లంతా నీటుగా ముస్తాబయి కారుల్లోనూ, స్కూటర్లమీద వచ్చారు.

సెక్రటరీగారు ఇంకా నీరసంగానే ఉన్నారు.

అందరికీ వినగ్గా ఉన్నారు ప్రిన్సిపాల్ గారు టీలుల కట్టుకొని.

'ఏం ఫరవా లేదని' డాక్టరు గారి మాటనే ఫిరాయిస్తూ కమిటీ మెంబర్లతో వాళ్ళ వాళ్ళ పనుల మీద వెళ్ళిపోయారు, మళ్ళీ వస్తామంటూ. అందర్నీ సాగనంపారు ప్రిన్సిపాల్‌గారు.

ప్రిన్సిపాల్ గారికి డాక్టరు వద్ద నుండి పిలుపు వచ్చింది. వినమ్రంగా డాక్టరు గారి దగ్గర కూడా వెళ్ళకోయి, తన హోదా గుర్తుకు తెచ్చుకుని హుందాగా ఆయున కెదురుగా కుర్చీలో కూర్చున్నారు.

"సారీ! సెక్రటరీగారు పడిపడం ఇదే మొదటి సారా?" అని అడిగారు డాక్టరుగారు.

"కాలేజీలో ఇదే మొదటిసారండి."

"అంటే ఇంటికా డెప్పుడైనా పడ్డారా?"

"తెలిసి ఆయున మామూలుగా చెప్పేరండి."

"ఆయునకి హార్ట్ ఎటాక్ వచ్చింది" చల్లగా చెప్పారు డాక్టరుగారు.

అవాక్కయిపోయారు ప్రిన్సిపాల్‌గారు. ఏవేవో ఆలోచనలు సుళ్ళు తిరిగాయి. కాని సెక్రటరీగారు కళ్ళు తెరిచిన దృశ్యం గుర్తుకొచ్చి స్థిమితపడి,

**అన్ని సంస్థలలో యోగ్యులైన వారి కన్న అయోగ్యులే ఎక్కువగా ఉంటారు. ఆ సంస్థకు జరిగే మేలు. కలిగే లాభం అయోగ్యులైన వారి వల్లనే చేకూరు తుంది.**

—రవిలాయక్

"ఫర్వాలేదంటారా?" అనడిగారు.

"మరేం ఫర్వాలేదు. అవునూ, ఈ రెండు మూడు రోజుల్లో ఆయున కేమైనా షాకేమైనా తగిలిందా?" డాక్టరు ప్రశ్నించారు.

"లేదండీ."

"మరి, మీ కాలేజీ గుట్టంతా నా చేతిలో ఉందని ఎవరైనా ఏమైనా రాశారా?"

"ఛ, ఛ, అదేం లేదండీ. అయినా అటువంటిది ఆఫీసు ఫైళ్లో ఎందుకుంటుంది" సీరియస్‌గా అడిగారు ప్రిన్సిపాల్‌గారు.

"మరి, ఏదో హఠాత్తుగా జరిగిన సంఘటన వలన ఆయున కిది వచ్చింది" అని ఆలోచనల్లో పడ్డారు.

"బాగానే తెలివిలో ఉన్నారు కదండీ వారు. ఆయున్నే అడిగేస్తే?"

"అదే చెయ్యాలి. కాని, ఇప్పుడే కోలుకుం టున్నారు కదా ఆ కారణం అడిగిం తర్వాత పరిస్థితి ఒక్కసారి విషమించవచ్చు. స్థిమితంగా ఆయున్నే చెప్పనివ్వండి" అన్నారు డాక్టరుగారు.

* * *

ఆ మర్నాడు డిస్చార్జి అయ్యారు సెక్రటరీగారు. ఆ సాయంకాలం ప్రిన్సిపాల్‌గారు వారింటికి వెళ్ళారు.

* * *

"డాక్టరు బాబుగారండీ! మా మావకి సరిగ్గా యినిపించడం లేదండీ ఈ మధ్య" అనంటూ, సర్వమ్మ "బాబుగారికి చెవి చూపించు" అని గట్టిగా అనింది ఒడపల్లితో.

వోడపల్లిని పరీక్ష చేస్తూ, "ఎప్పట్నుంచీ" అనడిగారు.

"మొన్నో వారం నుంచండీ" సర్వమ్మ అనింది.

"ఏం పని చేస్తావోయ్" గట్టిగా అడిగారు డాక్టరుగారు.

"కాలేజీలో ప్యూన్నండి" రెండోసారికి జవాబిచ్చాడు వోడపల్లి.

"నువ్వెక్కువగా ఏ పని చేస్తావ్ కాలేజీలో" మళ్ళీ రెట్టించారు గొంతు పెంచుకొని.

చెప్పాడు వోడపల్లి.

ఒక గ్లాసుడు మంచినీళ్ళు తాగి, అతను చెప్పిన జవాబు సవిమర్శిస్తుండగా బుర్రలో ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

"చూడు ..." అంటూ అతన్ని ఏదో ప్రశ్నించడంలో మునిగిపోయారు.

* * *

"అలాగేనండి ... తప్పక చేస్తాను, ఇదా మీ ప్రమాదానికి కారణం. అమ్మమ్మ ... మీరేమీ ఇదవకండి. నేను చూసుకుంటాగా. అయ్యా, తప్పకుండా నండి. ఇప్పుడే చెయ్యించేస్తా నా పని" అన్నారు ప్రిన్సిపాల్‌గారు సెక్రటరీగారితో.

* * *

"ఏమండీ, పాపం మనబ్బాయి నోట్సు పాడు చేశాడని వాళ్ళ మాస్టారు కోప్పడ్డారట. నే చెంత చెబుదామన్నా వినిపించుకోలేట్ట. నోట్సు రాసుకుం టూండగా గుండె గుభేలుమని కాలేజీ బెల్లు మోత గానే, ఆ అదిరిపాటులో పెన్ను క్రిందికి జారిందట. అదేం మాయదారి గంటండీ" సూర్యనారాయణ తల్లి అంది తన భర్తతో.

*

తను మళ్ళా కాలేజీకి ఎప్పుడైనా వెళితే, సర్వత పాపం గుర్తుకొచ్చి భయంతో సెక్రటరీగారు 'టంగ్' మని మ్రోగే కంచు గంటని తీసేసి, మరలా 'టంగ్' మనే గంటయినా ప్రమాదమేనని తన శ్రేయస్సు, పిల్లల శ్రేయస్సు కొరకూ క్లాసు క్లాసుకీ ఎలక్ట్రికల్ బెల్స్ వేయించారు. ✱

